# మోసం చేసిన మోహన్ కోటు

నిద్రనుంచి లేచేటప్పటికి సాయంత్రము 4 గంటలయింది. శారద టేబిల్ మీద కాఫీ తెచ్చిపెట్టింది. ఆలోచనలో నిమగ్నుడైన మోహన్ కాఫీ త్రాగలేదు. తాను చేసిన ఉద్యోగప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఇంటర్వ్యూలేవీ ఫలించలేదు. డబ్బంతా వృథా అయింది. "దీనికి కారణమేమిటి? నాకు తగిన చదువులేకా...పర్సనాలిటీ లేకా... సరియైన సిఫార్సులేకా? శారద కాపరానికి వచ్చి సంవత్సరముపైగా అయింది. నేను ఏదో పెద్ద ఉద్యోగస్థుడ నవుతానని మావాళ్లు నాపై కొండంత ఆశ పెట్టుకున్నారు. వారి ఆశలు నిరాశలు అవుతున్నాయి" అని అనేక ఆలోచనల్లో పడ్డాడు మోహన్. "ఏమండీ! ఇంకా కాఫీ త్రాగలేదా! ఏమిటీ తీవ్రంగా ఆలోచిస్తున్నారు? ఎందుకలాగున్నారు?" అని శారద భర్తవద్దకు వచ్చింది. "కొంచెం తల నొప్పిగా ఉంది, శారదా" అంటూ తల పట్టుకున్నాడు. "శారదా, మీ అన్నయ్య ఎప్పుడు వస్తాడన్నావ్? సంక్రాంతికి మీ వూరు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నావా?" అని అడిగేడు మోహన్. "శారద నవ్వుతూ. మొదటనుంచీ మన రస్తా ఒకే రకంగా ఉందండీ నన్ను ఏడ్పించాలనా మీ ఉద్దేశము? సంక్రాంతికి మీరు రారా? మీకు కట్నాలు అవసరంలేదు కాబోలు?" "నీవు వెళ్ళడము తప్పనిసరి. నేను నిరుడు వచ్చేను. మరి ఈ ఏడు నేను రానిశ్చయించలేదు" అని మోహన్ చెప్పగానే "మీరు తప్పకుండా ఈ సంవత్సరము కూడా రావాలి. రాకపోతే నేను ఒప్పుకోను" అంటూ మోహన్ భుజము కుదిపింది, శారద.

గుడిపూడి కామేశ్వరి

మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు మోహన్. తండ్రి చిన్నతనములోనే చనిపోయేడు. తమకున్న కొద్దిపాటి భూమిని అమ్మి తల్లి చదువు చెప్పించింది. మోహన్ బి. ఏ. ప్యాసు అయేడు. వెంటనే అనేక సంబంధాలు వచ్చాయి. ఆనందపురం గ్రామంలో గోవిందయ్యగారి కూతురు శారద నిచ్చి వివాహము చేసేరు. మోహన్‌కు కుటుంబ బాధ్యత పెరిగింది. తమతోపాటు తన తల్లిని ఇద్దర చెల్లెండ్రనుకూడా పోషించ వలసినదే కదా!




తెల్లవారింది. సూర్యకిరణాలు కిటికీలోంచివచ్చి గాఢనిద్రలోనున్న మోహన్‌ను మరింత జోగొట్టుతున్నాయి. బస్సుదిగి సూర్యం వచ్చేడు. అంతా పలకరించేరు. శారద గదిలోనికివెళ్ళి "ఇంకా పడుకున్నారేమిటండీ? లెండి, మా అన్నయ్యవచ్చేడు" అని లేపింది. వెంటనే లేచి సూర్యాన్ని కుశలప్రశ్నలు వేసాడు. "ఏం బావా, నీ ఉద్యోగ ప్రయత్నాలు ఏమయాయి? మొన్నను ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసులో నీపేరు రిజష్టరు చేయించేవుకదా, ఏదైనా వచ్చిందా? అని ప్రశ్నించేడు. మోహన్ తలదించుకొని "మూడు నాలుగు ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టేను. ఏదో ఒకటి తగలవచ్చును" అని జవాబిచ్చేడు. వారు మరేమి మాట్లాడక కాఫీత్రాగి బజారుకు బయలుదేరారు. మెయిన్‌రోడ్డులోనున్న ఒక బట్టల దుకాణంలోనికి వెళ్లేరు. చీరెలు, జాకట్టుగుడ్డలు చూచేరు. మోహన్ తన తల్లికి, శారదకు, చెల్లెండ్రకు బట్టలు పండుగకు కావాలని అనుకున్నాడు, కాని జేబులో పదిరూపాయలుమాత్రమే ఉన్నాయి. "ఏమిటి చూస్తున్నావు బావా? కావలిసిన బట్టలు అన్ని వేరపెట్టు" అన్నాడు సూర్యం. "వాళ్ళకు బట్టలు నచ్చుతాయో నచ్చవో అని, సంకోచిస్తున్నాను" అన్నాడు మోహన్. అన్నిటికి ఒకే బిల్లేనండీ?" అని శెట్టి అడగ్గానే మోహన్ బట్టలు వేరుచేసి "వీటి బిల్లువేరు, వాటి బిల్లు వేరు" అని అనగానే "ఒకటేబిల్లు అన్నిటికి రాయవయ్యా" అంటు సూర్యం హెచ్చరించేడు. మోహన్ మరి మాట్లాడలేదు: మనస్సులో సంతసించేడు. అందరిని పండుగకు రమ్మనమని ఆహ్వానించి సూర్యం, శారదను తీసుకొని ఆనందపురం చేరేడు.


పండుగకు రెండురోజులే వున్నాయి. ఇంతలో ఉదయం పోష్టువాడు ఒక కవరు తెచ్చిఇచ్చేడు. కవరు విప్పిచూడగానె తాను వెళ్ళిన సర్వీసు కమిషను పరీక్షలో ఉత్తీర్ణుడైనట్టును తనను కర్నూలు, ఇంటర్వ్యూకు రమ్మనమన్నట్లు తెలుసుకున్నాడు. ఈ విషయము తల్లితో చెప్పేడు. తల్లి సంతోషించి "నాయనా! మన కష్టాలు గట్టెక్కాయి" అంది కంటినీరు తుడు

కుంటూ "అమ్మా అప్పుడే కాలేదు నేనుదీనిలో కూడా ప్యాస్ అవాలి తెలుసా?" అన్నాడు మోహన్. "భయములేదు బాబూ, ఈ యనా తప్ప కుండా పరీక్షవుతావని నమ్మకముంది నాకు. మీ నాయన మహా ఉత్తములు. వారుచేసిన పుణ్యము మనకు ఫలిస్తుంది" అంటూ తల్లి తిరిగి సమాధానం ఇచ్చింది. చెల్లెళ్లిద్దరూ వీథి అంతా చాటారు, అన్నయ్యకు కర్నూలులో ఉద్యోగము వచ్చిందని. ఊరివాళ్లకు సమాధానం చెప్పేసరికి తలప్రాణం తోకకు వచ్చింది మోహన్‌కు.

'పండుగకు అత్తిగారింటికివెళ్ళే ఉద్దేశము లేదు మోహన్‌కు. రానూ పోనూ వాళ్లకు బోలెడు ఛార్జీలు ఉండాలి. తన వద్ద డబ్బు లేదు. కాని, మరి ఇంటర్వ్యూకు వెళ్ళటానికి డబ్బు ఎలాగు వస్తుంది? ఆఖరుకి చెల్లెండ్ర గాజులు నాలుగు కూడా తాకట్టు పెట్టేడు. మరి డబ్బు వచ్చే మార్గం లేదు. కాబట్టి, కట్నం గురించి అయినా సంక్రాంతికి ఆనందపురం వెళ్లాలి కదా అని ప్రయాణానికి నిశ్చయించేడు.

అలుడు సంక్రాంతికి ఒకరోజు ముందుగా నేవచ్చినందున గోవిందయ్యా అతని భార్య అమ్మన్న అంతమంది సంతసించేరు. "ఏమిటి వింతలు మోహన్" అని అడిగేడు గోవిందయ్య. "మరేమీటున్నాయి. అంతా కులాసాగా ఉన్నారు" అంటూ "నేను సర్వీస్ కమిషన్‌పరీక్షలో ప్యాసయ్యేను వారంరోజులలో కర్నూలుకు నన్ను ఇంటర్వ్యూకు రమ్మనమని కాగితం వచ్చింది" అని చెప్పేడు మోహన్ "సరేబాగుంది కాని నీవువెళ్ళే ప్రయత్నంలో ఉన్నావా లేదా?" అని గోవిందయ్య అడిగేడు. మోహన్ జవాబు ఇవ్వకుండానే "నాన్నా, నేను వచ్చేటప్పటికే అన్ని సిద్ధం చేసేరు" అంటూ శారద చిరునవ్వు నవ్వింది. మోహన్ ఆవిషయం గ్రహించేడు.

ఆనాడు సంక్రాంతి పండుగ ఉదయం అభ్యంగన మొనర్చి బట్టలు వేసుకొని కూచున్నాడు మోహన్. సూర్యంవచ్చి మోహన్ ముఖమునకు బొట్టుపెట్టి నూరు రూపాయలు కాగితం ఇచ్చేడు. రాత్రి శారదతో "శారదా! గత సంవత్సరము రూ. 50 ఇచ్చేరు కదా. మరి ఈ యేడు రూ 100 లు కట్నం యిచ్చేరెందుకు?" అని అడిగేడు మోహన్. "వచ్చేయేడు రూ 200 ఇస్తారు" అని నవ్వుతూ అంది శారద. "నీమాటలు నాకు అవగాహన కావటంలేదు." అని చిరాకుగా అన్నాడు మోహన్. "ఎందుకు అవుతాయి. ఉద్యోగము లేనంత కాలము మన బాధ్యత మా వాళ్ళపైకూడా పడిందికదూ" అని సమాధానం ఇచ్చింది. మరి నీవు చింతించనవసరం లేదు ఈసారి తప్పకుండా నేను సెలక్టు అవుతాను, అంటువుండగానే ఎవరోలోపలినుంచి పిలిచేరు. శారద వెళ్లిపోయింది: మర్నాడు



# ★ మోసంచేసిన మోహన్‌కోటు ★

ఉదయం మోహన్ శారదను తీసుకొని విజయనగరం చేరేడు. ఇంటివద్ద తల్లివాళ్ళకు సాయము ఉండాలని శారదను మరి ఉంచలేదు.

"నేను ఇంతకాలము ఇంటర్వ్యూలలో నెగ్గకపోవడము నాకు, అర్హత లేక గాదు, పర్సనాలిటీ లేక కాదు. దానికి ఒకటే కారణము. వేషం లేక. వేషం లేకుండా భాష ఉన్నా రాణించదు, భాష లేకపోయినా వేషం ఉంటే బ్రతుకు తెరువు వుంటుంది. అప్పుడు మన ప్రయత్నాలు ఫలిస్తాయి" అని ఒక నిర్ణయానికి వచ్చాడు. మోహన్ డబ్బు ఖర్చయినా ఈ తరుణం ఉంచకుండా తనకిచ్చిన కట్నంలో ముప్పయి ఇచ్చి మంచి లేతాకుపచ్చకోటు కొన్నాడు. ఇటుపైని ఇంటర్వ్యూలకు ఈకోటు తొడుక్కొని వెళ్ళాలని నిశ్చయించేడు. ఎరువుకోటుల ప్రారబ్ధం తప్పింది.

కర్నూలులో ఇంటర్వ్యూబోర్డుముందు హాజరయ్యాడు మోహన్. ఇంటర్వ్యూ పూర్తి అయింది. అంతమందినీ ఆ కోటు ఆకర్షించింది. తప్పకుండా తనను సెలక్టు చేస్తారని ధైర్యంతో తిరిగి ఇల్లుచేరాడు.

......నెలగడిచింది......రెండు నెలలు పూర్తి అయేయి...పక్కింటి రామావతారానికి ఆర్డర్సు వచ్చేయి. మోహన్‌కు మాత్రము రాలేదు. చాలా దిగులు చెందేడు. "గోరుచుట్టుమీద రోకటిపోటు" అన్నట్టు తన బాధతో పాటు పూర్వం అమ్మలక్కలకు సమాధానాలు చెప్పలేనేసరికి చాలా బాధ అవుతూవుండేది. విసుగుతోను విచారముతోను బాధపడుతున్నాడు; కాని మనోధైర్యము పోగొట్టుకొనలేదు. ఎప్పటికైనా తన పచ్చకోటులోనే పరీక్షలో నెగ్గాలని పట్టుదల హెచ్చింది. రోజులు గడుస్తున్నాయి. లాండ్రీకి వేసిన కోటును జాగ్రత్తగా దాచేడు. ఇంటర్వ్యూ సమయాలలో తప్ప మిగతా సమయాలలో దానిని వాడదలచలేదు. అంతలో ఆ వూరిలో ఇన్సూరెన్సువారు ఆర్గనైజర్లను వేసుకొంటున్నట్లు తెలిసి తన కోటు వేసుకొని యథావిధిగా రహదారి బంగళాకువెళ్ళి వారిని కలిసేడు. గంటక్రిందటే అందరిని రిక్రూటుచేసేమని చెప్పేరు. కత్తివేస్తే నెత్తురులేదు ముఖానికి. ఇతని వేషంచూచి వీధివాళ్ళకు, ఇతడు ఎక్కడికో ఇంటర్వ్యూకు వెళ్ళేడని తెలిసింది. ఇంటికిరాగానే చిరునవ్వుతో "ఏమండీ! ఎక్కడికి వెళ్లేరు. అప్పుడే వచ్చేరేమి?" అని శారద ప్రశ్నించింది. "స్నేహితునిదగ్గర పనిఉండి వెళ్లేను" అని తలదించుకొని సమాధానము ఇచ్చేడు. "కాని, మనకుమాత్రం పనిఅయ్యేటట్టులే"దని మెల్లగా అంది శారద. "ఫో, ఇక్కడనుంచి" అని కోపంగా ఇంటిలోకి గెంటేడు. శారద చిన్నబుచ్చుకొని ఇంటిలోనికి పోయింది. అమాయకురాలగు శారదను కసరినందుకు పరితపిస్తూ ఉండగానే నిద్రాదేవత జోగొట్టింది......సాయంత్రము 6 గంటలయింది. శారద తెచ్చిన కాఫీ త్రాగి ఆలోచనలు ప్రారంభించేడు. ప్రభుత్వాన్ని నిందించడము మొదలుపెట్టేడు. "ప్రతిసంవత్సరము మన యూనివర్సిటీలు అనేక వేలమంది గ్రాడ్యుయేట్లను తయారుచేస్తున్నాయి. నిరుద్యోగ సమస్య మాత్రం ఏటేటా హెచ్చుతున్నది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వము ఏంచర్య తీసుకొంటున్నది? ఉన్న ఆస్తిపాస్తులు అమ్ముకొని చదువుకొన్న నాబోటి వాళ్లగతి ఏమౌతుంది? నేను ఏ శాసనసభ్యుడినో లేక లోక్‌సభా సభ్యుడినో అయేమాటుంటే, నాకీసమస్యలోవున్న అనుభవముబట్టి ప్రభుత్వమును బాగా ఖండించేవాడిని" అని అనేక రకాలుగా అనుకున్నాడు.

ఆ మర్నాడు మళ్ళీ పోస్టుమేన్ కవరుతో హాజరు...ఈసారి విశాఖపట్టణము హిందుస్థాన్ షిప్‌యార్డులో గుమస్తా ఉద్యోగము గురించి ఇంటర్వ్యూకు రమ్మనమని. కవరు విప్పేటప్పటికి సంతోషముకన్న దుఃఖము అశాంతి హెచ్చినవి ప్రాణము విసిగింది. ఇంటర్వ్యూలకు వెళ్లే ఖర్చు తన కాలేజి


## అందముగ మన్నే ఒక అందమైన చీర!

మీరు బిన్నీవారి అసలైన సిల్కు జార్జెట్ చీర కట్టుకుంటే ఎంతో అందముగ కనపడతారు అది అసలైన సిల్కుతో నేయబడినది కనుక దాని మెత్తదనము మరియు సహజమైన తళతళ చాల కాలము ఉండును.

బిన్నీవారి అసలైన సిల్కు జార్జెట్ చీరలను ఎన్నోసార్లు యింటివద్ద ఉతుకుకున్నా అవి ఒంటిమీద అందముగ వెలిగేలా ఉంటాయి. వాటి మనోహరమైన రంగులు పోవు.

అందముగ చాల కాలము మన్నే బిన్నీవారి సిల్కు జార్జెట్ చీరలను కొనండి!



బిన్నీవారి యితర సిల్కు చీరలు;

మెత్తని సిల్కు చీరలు: పుష్పదళమువంటి ఈ మెత్తని సిల్కు చీరలు. బంగారు అంచు మరియు సరిక్రొత్త డిజైనులతో తళతళలాడే రంగులలో దొరకుతున్నాయి. వీనిని యింటివద్ద ఉతుకుకోవచ్చును.

క్రేప్ సిల్కు చీరెలు: ఈ క్రొత్త అందమైన, స్వచ్ఛమైన సిల్కు చీరె నేత్రానందకరమైనది. అందమైన బంగారు అంచులు.

అసలైన బిన్నీవారి చీరలన్నిటిమీద బంగారు రంగులో యీ ముద్ర వేయబడియున్నది

బెంగుళూరు వులెన్, కాటన్ అండ్ సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్
మ్యానేజింగ్ ఏజెంట్లు:
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

BY. 3120 a (R)

కొదువుకయిన ఖర్చుకు రెండు రెట్లు యింది. పోని మానేద్దామనుకుంటే కుటుంబ పోషణ ఎట్లా? "సరే ఏ పుట్టలో ఏపాము ఉన్నదో ఎవరికి తెలుసు" అంటూ పదిరూపాయిలు అప్పుతెచ్చి విశాఖ పట్టణానికి ప్రయాణమయేడు. యథావిధిగా తనకోటు వేసుకొని ఉదయమే రైలుకు ప్రయాణమయేడు. ఎదురుగుండా ప్రక్కింటి గోపమ్మ చీపురుకట్టతో గుమ్మము కడగడానికని వచ్చి మోహన్‌ని చూచి "నాయనా! ఇంత ఉదయమే ఎక్కడికి బయలుదేరావు? వెళ్లు వెళ్లు" అంది. ఆమెకు సమాధానము ఇవ్వకుండా కాళ్ళు కడుక్కుందామని ఇంట్లోకి వెళ్ళేసరికి వంటఇంట్లో పిల్లి పాలు త్రాగుతున్నది. దాన్ని తోలి పాదములు కడుక్కొని రైలుకు బయలుదేరాడు. మధ్యాహ్నము ఒంటిగంటకు ఇంటర్వ్యూ చేసే మెంబర్లు ముందు సిద్ధమయేడు. వారు కొన్ని ప్రశ్నలు అడిగిన తరువాత అందులో ఒక సభ్యుడు "అబ్బాయి నీవు ఈమధ్య సింధియా కంపెనీకి ఉద్యోగముగురించి వచ్చేవుకదూ?" అని ప్రశ్నించేడు. "యస్సార్" అని సమాధానము ఇచ్చేడు మోహన్ "అవును నీకోటు చూచి పోల్చేను, జ్ఞాపకము వచ్చింది" అని ఆ సభ్యుడన్నాడు. ఇకనీవు వెళ్ళవచ్చునన్నాడు చైర్మన్. గుండెలు జారాయి. నా గురించి వీడికి ఎలాగు తెలిసింది. సింధియాకంపెనీకి, దీనికి ఏమి సంబంధములేదే? అనుకొంటూ బయటకు వచ్చేడు మోహన్. అంతా అంధకారమయింది. తిరిగి ఏముఖంతో ఇంటికి వెళ్ళడం? మరి మాబాధలు గట్టు ఎక్కవు అని అనుకొంటూ సముద్రములో దూకితే మరి బాధలుండవు, ఆత్మకి శాంతి ఉంటుందని టవున్‌హాలునుంచి సముద్రానికి చేరాడు. ఒడ్డున కూర్చొని ఆలోచింపసాగేడు. తనను నమ్ముకొని ఆధారపడ్డవారిని దుఃఖసముద్రములో ముంచి తాను సముద్రములో పడుట చేతకానిపని అని ఆలోచించి, అటువంటి పనిచేయుటకు ఇచ్ఛగించలేదు. "ఎప్పటికైనా కష్టాలు గట్టు ఎక్కుతాయి" అనే ఆశతో తిరిగి ఇంటికి వెళ్ళదలుచుకున్నాడు కాని కోటును మాత్రం తిరిగి ఇంటికి తీసుకొని వెళ్ళకూడదని నిశ్చయించుకున్నాడు. ఈ కోటువల్ల తన ఉద్యోగము రాకపోవడమే కాకుండా చాలా అవమానముకూడా కలుగుతోందని ఎవరు చూడకుండా ఆకోటును సముద్రములో విసిరి గబగబా ఎంప్లాయిమెంటు ఆఫీసు రోడ్డును బట్టేడు, తనకు ఏమైన ఉద్యోగము ఉన్నదేమో తెలుసుకుందామని ఆ ఆఫీసులోకి వెళ్లాడు. అతని కష్టాలు ఒడ్డు ఎక్కేయి. తనను హైదరాబాదులో ఎక్సైజు సబిన్‌స్పెక్టరుగా వేసిన కాగితం తీసుకొని స్టేషనుముఖము పట్టేడు. తాను నమ్మలేకపోయేడు. చావుకు సిద్ధపడితే మేలే జరిగిందని కోటుపోయినా నూటికి దొరికిందనుకుంటూ రైలు ఎక్కేడు.

సముద్రములో తేలుతున్న కోటు చూచి ఎవరో సముద్రములో పడిపోయారని, విశాఖపట్టణంలో పుకారు లేచింది. మనిషి తేలలేదు, కోటును తీసేరు. పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టేరు. ఇంతలో మోహన్ స్నేహితుడొకడు ఆ కోటు చూచి పోలీసులతో అది స్నేహితుని కోటు అని దానిని మోహన్ తొడుక్కొని ఉండగా సాయంత్రము 8 గంటలకు చూచేనని స్టేట్‌మెంటు ఇచ్చేడు. వెంటనే ఇంటికి వైరు చేసేడు. "మోహన్ సముద్రములో కొట్టుకొని పోయినాడు. కోటు తేలింది" అని. వైరు వచ్చేటప్పటికి ఇంకేముంది గొల్లుమని ఏడ్వసాగేరు. చుట్టుప్రక్కల అమ్మలక్కలూ పరామర్శ చెయ్యడం ప్రారంభించేరు. మోహన్ రైలు దిగి ఇంటికి వస్తూ ఏడుపువిని ఏ విపత్తు వచ్చిందో అనే గాభరాతో మరింత త్వరగా ఇల్లు చేరాడు. "ఏమిటమ్మా" అన్నాడు కన్నీళ్ళతో. అంతా ఆశ్చర్యభరితులయ్యారు. జరిగినదంతా మోహన్ చెప్పేడు. 'మోహన్ కోటు మంచి మోసం చేసిం'దంటూ చుట్టుప్రక్కల వాళ్లు నవ్వుకుంటూ ఎవరిళ్లు వాళ్లుచేరారు. "మంచి పనే చేశావు. భోజనానికి లెండి" అని శారద అనగానే వంట ఇంట్లోకి అంతా చేరారు. ★

